


# NO MORE

## త్రియేక దేవుడైన యేసు నామమునకు మహిమ కలుగును గాక!

1. *పాపపరిహారార్థ బలి ఇకను ఉండదు :*
   - *హెబ్రీ 9:26* అట్లయిన యెడల జగత్తు పునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసి వచ్చును. అయితే ఆయన యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను
   - హెబ్రీ 10:18 వీటి క్షమాపణ ఎక్కడ కలుగునో అక్కడ పాపపరిహారార్థబలి యికను ఎన్నడును ఉండదు.
2. *పాపములను ఇకను జ్ఞాపకము చేసికొనను:*
   - *హెబ్రీ 10:17* వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను అని ప్రభువు చెప్పుచున్నాడు.
   - యెషయా 44:22 మంచు విడిపోవునట్లుగా నేను నీ యతిక్రమములను మబ్బు తొలగునట్లుగా నీ పాపములను తుడిచివేసి యున్నాను నేను నిన్ను విమోచించియున్నాను, నాయొద్దకు మళ్లుకొనుము.
3. పాపము ఇకను జ్ఞాపకం ఉండదు :
   - *హెబ్రీ 10:2* ఆలాగు చేయగలిగిన యెడల సేవించువారొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా,
   - హెబ్రీ 10:22 మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునైయుండి, విశ్వాసవిషయములో(లేక, విశ్వాసముయొక్క) సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము .
4. ఇకను పాపము చేయకుండుము :
   - యోహాను 5:14 అటు తరువాత యేసు దేవాలయములో వానిని చూచి ఇదిగో స్వస్థతనొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా
   - రోమా 6:1,2 ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము?

పాపములో మరణించిన మనం నీతిలో,నీతి కొరకు జీవించడం నేర్చుకోవాలి.

కాబట్టి నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభము, నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను.